వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 11 జనవరి 2025


## వైభవంగా సీతారాముల గ్రామోత్సవాలు

**సిద్దవటం, జనవరి 10, ప్రభాతవార్త:**



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లోని పలు దేవాలయాల్లో విశేష పూజలు జరిగాయి. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి, సాయినగర్, పార్వతీపురం, వెంకటేశ్వరపురం ఆలయాల్లోని సీతారాముల మూల విరాట్ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ వీధుల్లో గ్రామోత్సవం చేశారు. భక్తులు స్వామి వారికి కాయ, కర్పూరాలను సమర్పించి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సాంబయ్య మాట్లాడుతూ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి పర్వదినాన స్వామి వవార్ల మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించే విధంగా తగు ఏర్పాట్లు చేసి గ్రామోత్సవం నిర్వహించామన్నారు. సకాలంలో వర్షాలు పడి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## మిని గోకులాలు ప్రారంభం

**చాపాడు, జనవరి 10, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా 9 గ్రామాలలో శుక్రవారం 15మినీ గోకులాలను మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ వీరశేషారెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. మండలం లోని మడూరు గ్రామ పంచాయతీలో 3, అన్నవరం గ్రామపంచాయతీలో 2, చియ్యపాడులో 1, బద్రిపల్లె 1, అల్లాడుపల్లి 1, చాపాడు 2, ఎస్.ఓబాయపల్లి 2, పల్లవోలు 2, నాగులపల్లె 1 ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జగదీశ్వర్ రెడ్డి, ఉపాధి సిబ్బందితో పాటు టిడిపి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, శివరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను

# పటిష్టంగా నిర్వహించాలి

**రాయచోటి జనవరి 10 ప్రభాత వార్త**

అన్నమయ్య జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించి లక్ష్యసాధనలో వందశాతం ఫలితాలకు కృషి చేయాలని 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకు విచ్చేసిన 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ ను స్థానిక కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసీ ఆదర్శ రాజేంద్రన్ లు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా సమీక్షలో భాగంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వివిధ ప్రాజెక్టులకు సంబంధించినటువంటి అంశాలలో పురోగతి మీద సమీక్ష నిర్వహించటానికి రావడం జరిగింది. కలెక్టరేట్ నందు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్షించడం జరిగింది. స్థూలంగా సమీక్షకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంలో మరియు వివరించడంలో అధికారుల మధ్య కొంత సమన్వయ లోపం ఉంది. దాన్ని సరి చేసుకోవాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా ఈ సమీక్షలో ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం 1 మరియు 2, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం కుసుమ్ వ్యవసాయానికి విద్యుత్ అందించే పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న యూరియా సబ్సిడీ అలాగే జాతీయ ఆహార భద్రత పథకం, గరీబ్ కళ్యాణ అన్న యోజన తదితర అంశాలలో సమగ్రంగా సమీక్షించారు. శాఖల మధ్య సమన్వయంతో పథకాల అమలుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని రూపొందించాలన్నారు. ముఖ్యంగా మన్రెగ్గాకు సంబంధించి 300 రావాల్సిన వేతనం 259గా ఉంది దాన్ని ఏ విధంగా మెరుగుపరచాలో ఆ దిశగా సరైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దాదాపు రెండు లక్షల పైబడిన వారికి పనులు కల్పించడం జరిగింది. అందులో 8588 కుటుంబాలు 100 పని దినాలు పూర్తి చేసుకున్నాయి. మెటీరియల్ కాంపోనెంట్ కు సంబంధించి ఏడాది రూ. 132 కోట్లు అంచనా కాగా, ఇప్పటివరకు రూ.102 కోట్లు ఖర్చు చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో సాధ్యమైనంత ఎక్కువ పనులు కల్పించి వందశాతం లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. జల్జీవన్ అంశంలో 3.28 లక్షల గృహాలు ఉండగా 3.16 లక్షల గృహాలకు సురక్షిత తగునీరు కనెక్షన్లు ఇచ్చినట్లు అధికారులు వివరించారు. దీనిని ఒకసారి పునః సమీక్షించుకోవాలని సూచించారు. జల్జీవన్ మిషన్ అంశంలో రివైజ్డ్ ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్టు దాదాపు రూ.70 వేల కోట్ల రూపాయల అవుతుందని అంచనా. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నిర్లక్ష్యం చేసి సరిగా పనులు చేయకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అధిక భారం పడింది. జిల్లాలో సరైన అంచనా నివేదికలు రూపొందించాలన్నారు. అలాగే ఎక్కడైతే దీర్ఘకాలికంగా నీటి వనరుల లభ్యత ఉందో దాని ఆధారంగా జల్జీవన్ మిషను పూర్తి చేయాలి. ఇందుకు బోర్లపై ఆధారపడి పథకాన్ని అమలు చేయరాదన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంకు సంబంధించి ఏడాది లక్ష్యం ఇంకను నిర్దేశించలేదని అధికారులు తెలిపారు, ఒకసారి శాఖ పై స్థాయిలో విచారించి సమాచారం తెలుసుకోవాలని సూచించారు. గత సంవత్సరాలలో పూర్తి చేయని పనులకు సంబంధించి కూడా ఈ ఏడాది లక్ష్యాలుగా నిర్దేశించుకున్నట్లు తెలుస్తోంది. పీఎం ఆవాజ్ యోజన సంబంధించి దాదాపు 79,720 గృహాలు మంజూరు కాగా, ఇప్పటికి 37,2502 ఇండ్లు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. పూర్తిచేసిన ఇండ్లలో జీవనానికి అవసరమయ్యేలాగా మౌలిక వసతులు విద్యుత్, నీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ కల్పించి లబ్ధిదారులు ఆవాసం ఉండేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 40 వేల ఇండ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. టిడ్కో గృహాలకు సంబంధించి... మొత్తం 3936 గృహాలు ఉండగా 2112 ఇల్లు పూర్తి అయి అందులో నివాసం ఉంటున్నట్లు అధికారులు తెలపడం సంతృప్తికరం. ఈ




అంశంలో రాష్ట్ర ప్రగతితో పోలిస్తే జిల్లా ప్రగతి బాగుందన్నారు. వీటితోపాటు 2019 ముందు 25వేల నుంచి 30 వేల వరకు మంజూరైన ఎన్టీఆర్ గృహాలు ఉండగా గత ప్రభుత్వంలో 5 ఏళ్ళు వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. వాటిని కూడా ఏ విధంగా పూర్తి చేస్తారు, అందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, అందుకు చేయాల్సిన వ్యయంపై అంచనాలు రూపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు. అమృత్ పథకం మొదటి దశ కింద పట్టణ ప్రజలకు రూ.45.69 కోట్లతో మూడు పనులను చేపట్టారు. 62 శాతం పనులు పూర్తయినట్లు నివేదికలో పేర్కొన్నారు. అయితే ఇందుకు సంబంధించి సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని పనులన్నీ పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. అమృత్ పథకం మొదటి దశలో పూర్తికాని పనులను అమృత్ రెండవ దశలో కలుపుకొని ముందుకు వెళ్లాలని ఇందుకు ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. పారిశుద్ధ పనులను కూడా మెరుగు పరచాలని సూచించారు. పట్టణంలో 28,272 గృహాలు ఉండగా దాదాపు 12 వేల గృహాలకు కుళాయి కనెక్షన్స్ ఉన్నాయి. మిగిలిన గృహాలు అన్నిటికీ కూడా కొళాయి కనెక్షన్స్ ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ కులాయి కనెక్షన్స్ ఉంటే వాటిని గుర్తించి రెగ్యులరైజ్ చేసే చర్యలు తీసుకోవాలన్నారు. లక్పతి దీధిస్ పథకంలో భాగంగా జిల్లాలో 92,500 మందిని లక్షాధికారులుగా మార్చేటువంటి కార్యక్రమం అమలు చేస్తున్నారు. ఇందుకు రూ.4.20 కోట్లు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం లక్ష్యం కాగా అందులో రూ.2.63 కోట్లు ఆర్థిక సాయం అందజేశారు. ఇది సానుకూలంగా ఉంది. భవిష్యత్తులో మరింత మందిని లక్షాధికారులుగా చేసే కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. రాబోయే రెండు నెలల కాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. వ్యవసాయానికి డ్రోన్ల సహాయం అంశంలో భవిష్యత్తులో మండలానికి, ప్రతి పంచాయతీకి ఒక డ్రోన్ కేటాయించే లాగున కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వీధి వ్యాపారులకు సంబంధించి పీఎం విశ్వకర్మ కార్యక్రమాలు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయి. లక్ష్యాన్ని మరింత పెంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. జాతీయ ఆహార భద్రత చట్టం కింద గరీబ్ కళ్యాణ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కార్డులు దాదాపు 5 లక్షలకు పైబడి ఉన్నాయి. తద్వారా 16 లక్షల మందికి లబ్ధి చేకూరుతోంది. ఆహార భద్రత కింద అర్హులకు మాత్రమే అద్ది చేకూరాలని అనర్హులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి యం సూర్యఘర్ సంబంధించి పథకం యొక్క ప్రయోజనాలు అందే విధంగా విద్యుత్తు శాఖ, సేర్ప్, మెప్మా శాఖలతో పూర్తిగా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పీఎం కుసుమ్, పీఎం ఫసల్ బీమా, జాతీయ గోకుల్ మిషన్, ఇండస్ట్రియల్ పాలసీ తదితర అంశాలను కూడా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైకుంఠ వాస నమోస్తుతే..





**పులివెందుల, జనవరి 10, ప్రభాతవార్త :**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందులలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీవేంకటరమణస్వామి ఆలయం, శ్రీరంగనాథస్వామి ఆలయం, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయాలలో తెల్లవారు జామునుంచే భక్తులు ఉత్తర ద్వారం వైపు నుంచి శ్రీవారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి నాడు స్వామివారిని ఉత్తర ద్వారం గుండా వెళ్లి దర్శిస్తే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ, కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కష్టాలు తొలగిపోయి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దేవదేవుడిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు కృష్ణరాజేష్ శర్మ, వరదాచార్యులు స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరి క్యూలో నిలబడ్డారు.

**శ్రీరంగనాథస్వామి కళ్యాణం.. కమనీయం :**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, పచ్చ తోరణాల మధ్య స్వామివారి కళ్యాణం వేడుకగా జరిగింది. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ తంతులో ఆలయ చైర్మన్ సుదీకర్ రెడ్డి, బ్యాటరీ ప్రసాద్ ఈవో వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో బిజెపి సమీక్ష సమావేశం

**హాజరైన రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్**



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )**

రాజంపేట బిజెపి కార్యాలయంలో ఈరోజు జరిగిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర 20 సూత్రాల అమలుకమిటీ చైర్మన్ లంక దినకర్ ముఖ్యఅతిథిగా హాజరైనారుఈ సమావేశానికి జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. సభాధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ లంక దినకర్ని అత్యంత ప్రాధాన్యత గల 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్గా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమించడంలోనే ఆయన యొక్క ప్రాధాన్యత గొప్పతనం చెప్పకనే చెప్పినట్లు ఉందన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్గా అత్యంత సమర్థవంతంగా లంక దినకర నిర్వహిస్తున్న విష్ యు అందరికీ తెలిసిందే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రశంసలు అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు లంక దినకర్ని సన్మానించారు. అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాక గ్రామం నుండి ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లంక దినకర్ మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు జిల్లాలో మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత వెనుకబడిన జిల్లాల్లో ఉత్తరాంధ్ర జిల్లాలోని కొన్ని జిల్లాలు అదే వెనుకబాటు తనంతో అన్నమయ్య జిల్లా కూడా ఉందన్నారు. ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకునేటుగా చొరవ తీసుకుంటానన్నారు. ఈరోజు రాయచోట్లో కలెక్టరేట్లో జిల్లా సమీక్ష సమావేశం జరిగింది అన్నారు అందరు బాగా హాజరు కావడం జరిగిందన్నారు రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు ఈ సందర్భంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా పని చేస్తూ ఎన్నో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నారు రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ నేతృత్వంలో జిల్లాలో బిజెపి పార్టీ రోజుకు బలపడుతోందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముఖ్యంగా రాజంపేట రైల్వే కోడూరు నియోజవర్గాలు చెందిన ముఖ్య నాయకులు మండలాలు నూతన మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, కోడూరు అసెంబ్లీ కన్వీనర్ చెంగల్ రాజు, రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ రాంప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులుమస్తానయ్య, రాష్ట్రమైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహమ్మద్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, జిల్లా కార్యదర్శులు నరేంద్ర రాజు, తోట శ్రీనివాస్, ధీరజ, వాకిచర్ల సుబ్బారావు, తోట శ్రీనివాసులు ఇతరులు పాల్గొన్నారు.

## రెగ్యూలర్ సిబ్బంది బదిలీ తగదు

**మదనపల్లెక్రైం, జనవరి 10 ప్రభాతవార్త :**



ఎమ్మెల్యేకి విన్నవిస్తున్న స్టాఫ్‌నర్సులు

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 23 మంది రెగ్యూలర్ స్టాఫ్‌నర్సులు, హెడ్‌నర్సులను బదిలీ చేయాలని వైద్య విధాన పరిషత్ (ఎపివిపి) కమీషనర్ ఉత్వర్వులు జారీ చేశారు. ఎపివిపి పరిధిలో వున్న 23 మంది సిబ్బంది ఏడాది నుంచి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎద్యుకేషన్‌లో (డిఎంఈ)లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం మదనపల్లె మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయనుండటంతో ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందిని బదిలీ చేయాల్సి వుంది. ఇప్పటికే వైద్యుల బదిలీ పూర్తి కాగా, ప్రస్తుతం స్టాఫ్‌నర్సుల బదిలిలకు ఏర్పాటు చేస్తున్నారు. అయితే రోజుకు 1500 మందికి పైగా రోగులు చికిత్సలకు వస్తున్న సమయంలో సీనియర్ స్టాఫ్‌నర్సులను బదిలీ చేయటం తగదని పట్టణ ప్రజలు కోరుతున్నారు. సీనియర్ స్టాఫ్‌నర్సులు బదిలీపై వెళ్లిపోతే, క్రాంటాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆసుపత్రిని నడపాల్సి వుంటుంది. దీనివల్ల రోగులకు మెరుగైన చికిత్సలు అందే అవకాశం వుండదు. మరో రెండునెలల్లో మెడికల్ డిపార్టుమెంట్‌లో సాధరణ బదిలీలు జరిగే అవకాశం వుంది. అప్పటి వరకూ ప్రస్థుతం వున్న సిబ్బంది బదిలీలు ఆపాలని పలువురు కోరుతున్నారు.

**విద్యాసంవత్సరం మధ్యలో బదిలీలు ఆపించండి**

విద్యాసంవత్సరం మధ్యలో తమ బదిలీలు ఆపించాలని స్టాఫ్‌నర్సులు, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు విన్నవించారు. శుక్రవారం ఎమ్మెల్యేని కలిసిన వారు సాధరణ బదిలీల వరకూ తమకు కౌన్సిలింగ్ లేకుండా చూడాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే హెల్త్ కమీషనర్‌కు ఫోన్ చేసి, రెగ్యూలర్ సిబ్బందిని బదిలీ చేస్తే రోగులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. ప్రస్థుత సిబ్బందిని ఇక్కడే కొనసాగించాలని కోరారు. కార్యక్రమలో స్టాఫ్ నర్సులు మైథిలీ, సరస్వతి, హేమలత, నాగరత్న పాల్గొన్నారు.

## ప్రతి హామీని నెరవేరుస్తాం

**వేంపల్లి, జనవరి 10, ప్రభాతవార్త :**



ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లి ఇమామ్ నగర్ ప్రాంతంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.7.50 లక్షల వ్యయంతో నిర్మితమైన సిసి రోడ్డును వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒక విజన్ కలిగిన గొప్ప సిఎం, చంద్రబాబు నాయుడని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారని, దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, పిఆర్ ఏఇ శ్రీనివాసులు, నాయకులు ఎల్బిఆర్, తెలంగాణ వలి, పివి రమణ, బాలకృష్ణారెడ్డి, శేషారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, షరీఫ్, డాక్టర్ కరీముల్లా వేమాకుమార్, జబిబుల్లా, డక్కారమేష్, మహమ్మద్, భాస్కర్, మడక శ్రీను, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోదండరామాలయంలో

# ముక్కోటి ఏకాదశి వేడుకలు





**ఒంటిమిట్ట జనవరి10 ప్రబాతవార్త:**

స్థానిక కోదండరామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం వేకువ జామునే స్వామివారికి అభిషేక ంచేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం గరుడ వాహనంపై స్వామివారు ఉత్తర ద్వారంలో భక్తులు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు స్వామి ఉత్తర ద్వార దర్శనం కోసం బారులుతీరారు. తెల్లవారుజామునే 5 గంటలనుంచి భక్తులకు ఉత్తరద్వార దర్శనం ఆలయ ఆదికారులు భక్తులకు కల్పించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ఆలకంరించారు. బెంగుళూరు, చెన్నై తదితరల ఆప్రాంతాలనుంచి వివిధ రకాల పూలను తెప్పించి ఆలయాన్ని ఆలకరించారు. ఉదయం 10 గంటలను స్వామివారికి గ్రామెత్సం నిర్వహించారు. ముక్కోటి సందర్భంగా ఆలయ ఆదికారులు భక్తులను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నరు. సిఐ బాబు ఎస్ఐ శివప్రసాద్‌లు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదికార ప్రతినిది మేడా విజయశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసికోదండరామున్ని దర్శించుకున్నరు. ఆయనకు ఆలయ ఆదికారులు స్వాగతం పలికి దర్శనం కల్పించారు. తీర్ద ప్రసాదాలు ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయడిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, ఆదికారులు నవీన్, ఆర్చకులు వీణరాఘవాచార్యులు, శ్రావన్‌కుమార్, మనోజ్‌కుమార్, పవన్‌కుమార్, సిబ్బంది ప్రవీణ్, నాయక్ తదితరులుపాల్గోన్నారు.

**భక్తులకు ఆన్న ప్రసాదాలు పంఫిణీ**

కోదండరామాలయంవద్ద ముక్కోటి ఏకాదశి సందర్బంగా భక్తులు ఆన్న ప్రసాదాలు పంఫిణీ చేశారు. దాత సహాయంతో నిర్వాహకులు పసుపులేటి సుబ్బరాయుడు, పెన్నపేరూరు ఎంపిటిసి నారయణరెడ్డిలు ప్రసాదాలను పంఫిణి చేశారు. పులిహారా, పోంగళి ఆరటి పండ్లు పంఫిణి చేశారు. వేలాది మంది భక్తులకు ప్రసాదాలు పంఫిణి చేశారు. ఈకార్యక్రమంలో గండికోట నరసయ్య, సిగేబాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**దువ్వూరు, జనవరి 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వివిధ ఆలయాల్లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శణ భాగ్యం కల్పించారు. దువ్వూరులోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం నందు అలాగే గుడిపాడు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు అలాగే పలు దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శణాలు కల్పించారు. ఈ సంధర్భంగా దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. గుడిపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీవారి కళ్యాణం, అలాగే గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, అర్చనలు చేసి ఉత్తర ద్వార దర్శణం ద్వారా దేవుళ్లను దర్శించుకున్నారు.

## వైకుంఠ వాసా గోవిందా... గోవిందా...

**రాజంపేట అర్బన్ ,జనవరి 8 ప్రభాతవార్త**



గోవిందా ...గోవిందా ...గోవిందా... అంటూ వైకుంఠ వాసుని నామస్వరణతో సీతారామ, వెంకటేశ్వర స్వామి ఆలయాలు మారోగాయి. శుక్రవారం రాజంపేట, నందలూరులో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. నందలూరు సౌమ్యనాథ స్వామి ఆలయంలో వేలాది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం కోసం, స్వామి దర్శనం కోసం పోటెత్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక ఏర్పాటు చేసింది. రాజంపేట పట్టణం కొలిమి వీధిలో సీతారామ స్వామి ఆలయంలో తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వైకుంఠద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించారు. అనంతరం గోవింద నామ స్మరణ మధ్య స్వామికి పుష్పయాగాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. మనూరులో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లను చేశారు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామనగర్ లో వెలసిన తిరుమలగిరిలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ప్రధాన రహదారిలోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి వైకుంఠవాసుని గ్రామోత్సవం రాజంపేట పురవీదులలో అత్యంత ఘనంగా జరిగింది. వెంకట రాజంపేటలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున స్వామి దర్శనం కోసం వైకుంఠ ద్వార దర్శనం కోసం తరలివచ్చారు. రాజంపేట అమ్మవారిశాలలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శ్రీవారి కళ్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.

# అర్హులైన పేదలకు సాగు భూమి, ఇంటి స్థలాలు పంచే వరకు పోరాటం ఆగదు

**జమ్మలమడుగు, జనవరి 10, ప్రభాతవార్త:**

జిల్లాలో అర్హులైన ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలకు సాగు భూమి, ఇంటి స్థలాలు సాధించే వరకు పోరాటం చేస్తామని సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్డీవో కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్ రూపేష్‌కు సీపీఐ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు పాలక ప్రభుత్వాలు అర్హులైన వారికి రెండు ఎకరాల సాగు భూమి, ఇంటి స్థలాలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఓట్లు పొంది అధికారంలోకి రాగానే విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో డీకేటి మాఫియాకు వత్తాసు పలుకుతూ రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, అసైన్డ్, దేవాలయ, ఈనాం, వక్ఫ్ బోర్డు భూములనే కాకుండా స్మశానాలు కూడా ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకునేందుకు అడ్డగోలు అనుమతులు మంజూరు చేస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో పోరాడి సాధించుకున్న ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అడుగడుగునా ఉల్లంఘించబడుతోంది. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన రీ సర్వే 22ఏ చట్ట సవరణ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలైతే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వ్యవసాయ కూలీల చేతిలో ఉన్న భూములు కోల్పోయి ఒక్క ఎకరా భూమి కూడా మిగలదు. ఆర్థిక, రాజకీయ, సామాజిక వివక్షతకు గురవుతున్న వర్గాలకు జీవితంలో సొంత ఇళ్లు, సాగుభూమి సాధించి ఆత్మగౌరవంతో జీవించాలన్న



లక్ష్యం నెరవేరడం లేదు. గత వైఎస్ఆర్ పాలనలో ఆరు విడతల భూ పంపిణీలో కూడా భూమి దక్కని వారు 15 సంవత్సరాలుగా అధికారులు, పాలక వర్గాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ అసైన్‌మెంట్ కమిటీ నిర్వహించి అర్హులైన పేదలకు భూ పంపిణీ జరగకపోవడం విచాకరమన్నారు. పేదవాడికి సాగు భూమి పంపిణీ నిరాకరిస్తున్న అధికారులు భూ బదలాయింపు పేరుతో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నారని అలాంటి అధికారులు భరతం పట్టి రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలను గుర్తించి సాగు భూమి పంపిణీ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు లక్ష్మినారాయణ, వెంకటరమణ, మధు, శ్రీనివాసులు, గురుస్వామి, శంకర్, నాగరాజు, ఏఐవైఎఫ్ నాయకులు రాంప్రసాద్, చంద్ర పాల్గొన్నారు.

## మండల వైకాపా కన్వీనర్‌గా టక్కోలి శివారెడ్డి

**ఒంటిమిట్టజనవరి10ప్రభాతవార్త:**



మండల వైకాపా కన్వీనర్‌గా నరవకాట్‌పల్లికు చెందిన టక్కోలి శివారెడ్డిని నియమించారు. ఈ మేరకు సమాచారం అందినట్లు శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వైకాపాని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో తిరిగి పార్టీని బలోపేతం చేస్తాన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా విజయం తధ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మెహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. నన్ను కన్వీనర్‌గా నియమించినందుకు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాద్‌రెడ్డికి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డికి, ఆకేపాటి ఆనిల్‌కుమార్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠఏకాదశి పూజలు

**రాజుపాళెం, జనవరి, 10, ప్రభాతవార్త.**



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం గరుడవాహనంపైన సతీసమేతంగా శ్రీచెన్నకేశవస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉత్తరద్వారం పూలమాలలతో, పచ్చని తోరణాలతో ప్రత్యేక అలంకరణతో ముస్తాబు చేశారు, భక్తులు ఆద్యారంగా గుండా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మంటప ంలో వేదపండితులు వేదపారాయణం గావించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రత్యేక ఎర్పాట్లు చేశారు. మండల పరిధిలోని గ్రామ గ్రామాన వైష్ణవఆలయాలు సర్వాంగ సుందరంగా అలంకరించి ఉత్తరద్వారంను ముస్తాబుచేశారు, భక్తులు ఉదయం నుండి స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కొర్రపాడు గ్రామంలో నల్లవాగుక్షేత్రంలో వెలసిన శ్రీలక్ష్మీకంబ గిరిస్వామి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి పర్వదినంను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

## ఉపాధి ద్వారా పశువుల షెడ్లు ప్రారంభం



**దువ్వూరు, జనవరి 10, ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు నిర్మించుకున్న పశువుల షెడ్లను ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ నరసమ్మలు శుక్రవారం ప్రారంభించారు. మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వం పశువుల షెడ్లు నిర్మించుకుంటే ఉపాధి హామీ పథకం ద్వారా రాయితీ మంజూరు చేస్తామని ప్రకటించడంతో దువ్వూరు మండలంలో సుమారు 25పశువుల షెడ్లు నిర్మించుకున్నారు. వాటిని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ శుక్రవారం ప్రారంభించాలని ఆదేశించడంతో పశువుల షెడ్లను ప్రారంభించారు. గ్రామంలో భాగ్యమ్మ నిర్మించుకున్న పశువుల షెడ్డుకు ఉపాధి హామీ ద్వారా 2లక్షల 30వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, తాటి శ్రీనివాసులు, రమణా, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**దువ్వూరు, జనవరి 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చింతకుంట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంబేద్కర్ నగర్ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గింజల ధనరాజ్(44) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి అంబేద్కర్ నగర్‌కు చెందిన ధనరాజ్ గురువారం సాయంత్రం మైదుకూరుకు వెళ్లి తిరిగి అంబేద్కర్ నగర్‌కు పోతుండగా రోడ్డు క్రాస్ చేసే సమయంలో బొలేరో వాహనం ఢీకొనగా ధనరాజ్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ధనరాజ్‌ను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

## వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలు

**సిద్దవటం, జనవరి 10, ప్రభాతవార్త:**

మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. సిద్దవటం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చిరంజీవి గత నెల డిసెంబరు 8న అన్నమయ్య జిల్లాకు వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఇప్పటి నుంచి ఇన్‌ఛార్జి ఎస్సైగా ఒంటిమిట్ట మండల ఎస్సై శివప్రసాద్ కొనసాగుతున్నారు. అయితే మండలంలో ఇటీవల కాలంలో వ్యవసాయ బోర్లు, వైర్లు దొంగలిస్తుండడం, ఇళ్లలో చోరీలు జరుగుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అలాగే సంక్రాంతి పర్వదిన రోజుల్లో భారీ ఎత్తున పేకాట, కోడిపందెం జరిగే అవకాశం లేక పోలేదు. ఇకనైనా సిద్దవటం మండలానికి ఎస్సైని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఏమన్నారంటే సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు నూతన మండల ఎస్సైని నియమిస్తారని తెలిపారు.

## నేడు పులివెందులలో అభిషేక్‌రెడ్డి అంతిమ యాత్ర

### అంత్య క్రియల్లో పాల్గొననున్న మాజీ సీఎం వైఎస్ జగన్

**పులివెందుల, జనవరి 10, ప్రభాతవార్త :**



వైకాపా రాష్ట్ర వైద్య విభాగపు అధ్యక్షుడు లింగాల మండల ఇన్చార్జి వైఎస్ అభిషేక్ రెడ్డి మృతిని వైఎస్ కుటుంబ సభ్యులు నిర్ధారించారు. స్వగ్రామం పులివెందులలోని వైఎస్ కుటుంబం సభ్యుల సమాధి తోట యందు శనివారం అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం నుంచి ప్రజల, అభిమానుల సందర్శనార్థం వైఎస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహాన్ని ఆయన స్వగృహం నందు ఉంచబడును అని తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక లయోలా కాలేజి రోడ్డు నందు అన్న వైఎస్సార్ సమాధుల తోట యందు అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుంది అని కుటుంబ సభ్యులు తెలిపారు. మాజీ సీఎం వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన సతీమణి భారతి రెడ్డి శనివారం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు.

## రత్నం పాఠశాలలో రంగవల్లుల పోటీలు



**బద్వేల్ అర్బన్, జనవరి 10, ప్రభాత వార్త**

పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా విద్యార్థినిలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు విద్యార్థినిలు సంక్రాంతి శోభను తెలియజేసేలా ముగ్గులు వేసారు. దేశానికి పట్టుకొమ్మలు పల్లెలే అని, పల్లెలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి పండుగ అని, ప్రస్తుతం పట్టణాల్లో ఉన్న వారంతా గతంలో పల్లెల్లో ఉన్న వారేనని, మరియు రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారేనన్నారు. వివిధ పనులు, ఉద్యోగం, చదువు రీత్యా పట్టణాలకు వచ్చినప్పటికీ పల్లెలపై ఏమాత్రం మమకారం తగ్గలేదని పాఠశాల కరస్పాండెంట్ రత్నం పేర్కొన్నారు. తెలుగువారికి అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి పండుగ అని ఈ పండుగ గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఆయన తెలిపారు. అనంతరం పోటీలలో గెలిచిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త సి.వి. నాగేశ్వరరావు, డాక్టర్ చిన్న, చైతన్య జ్యోతి పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పీలేరు జనవరి 10 ప్రభాతవార్త ః**

పీలేరులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో కార్యక్రమానికి హాజరయ్యారు. కళాశాల ఆవరణం రకరకాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ప్రతిష్టించారు. అనంతరం భోగి మంటలు వేసి అందరికీ పొంగళ్ళు పంచిపెట్టారు. విద్యార్థులు అధ్యాపకులు కలిసి జానపదాలు, కోలాటాలు వేశారు. విద్యార్థులు గొబ్బి పాటలు పాడుతూ గొబ్బిల్లాటలు ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారుల పండుగని తరతరాలుగా పాడిపంటలతో కలిసిమెలిసి బతకడానికి చిహ్నంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటామని తెలియజేశారు. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి అని దీనిని అందరూ సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, మన సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు రాయలసీమ సంగీత నృత్యోత్సవాలు

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీకృష్ణగీతాశ్రమంలో శనివారం నుంచి సోమవారం వరకు రాయలసీమ సంగీత నృత్యోత్సవాలను శ్రీనటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నటరాజ కళాక్షేత్రం నాట్యగురువు మోహిద్దీన్ ఖాన్ తెలిపారు. కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు రాయలసీమ సంగీత నృత్యోత్సవాలను నిర్వహిస్తున్నామని, మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వేడుకలో రాయలసీమతో పాటు బళ్ళారి, పలు కర్నాటకకు చెందిన 250 మంది పైగా కళాకారులు పాల్గొని కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్య ప్రదర్శన చేయనున్నామని వివరించారు. పలువురికి రాయలసీమ సంగీతరత్న, నృత్యరత్న అవార్డులు ఈ సందర్భంగా ప్రధానం చేయనున్నామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర సంగీత నాటక అకాడమి రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, కేంద్ర సాంస్కృతిక శాఖ సభ్యుడు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, ఎస్వీ సంగీత నృత్యకళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్. జమునారాణి, నాట్య కళాప్రపూర్ణ డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొననున్నారని వివరించారు. ఈ వేడుకల్లో కళాభిమానులు, కళాకారులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

**అట్లూరు జనవరి 10 ప్రభాత వార్త :**

202425 సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు నేటి నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చునని అట్లూరు ఎంపీడీవో భాస్కర బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల తర్వాత లబ్ధిదారుల రుణాల మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని కొలుత బ్యాంకి లింకేజీ తో సబ్సిడీ రుణాలను వివిధ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. సబ్సిడీ రుణాల కోసం నేటి నుంచి బీసీలు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మొత్తం 52 రకాల పై ఉపాధి యూనిట్లను స్థాపించినందుకు దరఖాస్తులను స్వీకరించరున్నారు. వీటితో పాటు 8 లక్షల యూనిట్ విలువతో జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేసేందుకు కూడా అవకాశం కల్పించారు అని తెలిపారు.

## గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**మదనపల్లె, జనవరి 10 ప్రభాతవార్త :**



మదనపల్లె రూరల్ మండలం బొమ్మనచెరువు పంచాయితీ మందబండలో రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన గోకులం షెడ్డును ఎమ్మెల్యే షాజహాన్‌బాషా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొమ్మనచెరువు పంచాయితీ ప్రజల కోరిక మేరకు తమ ప్రభుత్వం గోకులం షెడ్డుకు రూ.3లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఇంకా అవసరమైన సహాయం చేయటానికి తాను సిద్దంగా వుంటానన్నారు. అనంతరం బసినికొండ పంచాయితీలో పచ్చదనం చల్లదనంలో భాగంగా బసినికొండ కాలిమార్గంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే వైకుంఠ ఏకాదశి పర్వదినం పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి కింద మంజూరైన రూ.6.90లక్షల చెక్కులను బాధితులకు అందజేశారు.

## లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

**తొండూరు, జనవరి 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు వేకువ జామునుండే భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి తరలివచ్చారు. స్వామి వారి పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**బద్వేల్ అర్బన్ , జనవరి 10 , ప్రభాతవార్త :**



వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని నెల్లూరు రోడ్డులో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ఉత్తరద్వారా ద్వార ద్వారా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు, వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుండే వేలాదిమంది భక్తాజులందరూ తరలివచ్చి ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామరెడ్డి మరియు ఆలయ ఈవో మరియు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టారు, ముక్కోటి ఏకాదశి సందర్భంగా టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, రామమూర్తి నాయుడు, టిడిపి జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కనుమరుల పూటీ శ్రీ రామచంద్ర వరప్రసాద్, మదళ్ళ పల్లె వాసు, మస్తాన్ బాబు, లకిడి విజయభాస్కర్, ఓబుల్ రెడ్డి, తోపాటు పలువురు కూటమి నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఆలయ కమిటీ సభ్యులు సాధర్వంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## మినీ గోకులాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే

**చిట్వేలి, జనవరి 10, ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మితమైన మినీ గోకులాల ప్రారంభోత్సవానికి రేపు అనగా శనివారం ఉదయం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అరవ శ్రీధర్ చిట్వేలికి వస్తున్నట్లు ఎంపీడీవో మోహన్ తెలిపారు. ఇందులో భాగంగా తిమ్మయ్య గారి పల్లి, పోలోపల్లి గ్రామాలలో నిర్మితమైన మినీ గోకులాలను ప్రారంభిస్తారని అన్నారు. ఉపాధి సిబ్బంది తప్పక హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి మీడియా మిత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పీలేరు జనవరి 10 ప్రభాతవార్త ః**



నాయి బ్రాహ్మణుల సామాజిక వర్గ ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ తెలిపారు. శుక్రవారం పీలేరులో. సాక్సోఫోన్ విద్వాంసులు హసనాపురం ఎర్రయ్య, అంజిల ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మొట్ట మొదటిసారిగా నాయి బ్రాహ్మణులను గుర్తించి, కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. తదనంతరం ఆ ఖ్యాతి ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లభిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఆదరణ పథకం ద్వారా రాష్ట్రంలోని కుల సంఘాలకు భరోసా ఇచ్చారని తెలియజేశారు. 33 బీసీ సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు మంజూరు చేసి, వారి అభివృద్ధికి పాటుపడిన ఘనత చంద్రబాబు నాయుడు దని ఆయన అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరుకు 56 బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకుండా అలంకారప్రాయంగా మార్చారని ఆయన ధ్వజమెత్తారు. బీసీల అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా ఓ మూల కూర్చోబెట్టారని గత వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించారు. నిధులు పుష్కలంగా ఉండే కార్పొరేషన్లకు సొంత సామాజిక వర్గం నుంచి చైర్మెన్లను నియమించి, నిధులు లేని కార్పొరేషన్లను బీసీలకు అప్పచెప్పారని ఆరోపించారు. నాయి బ్రాహ్మణ సంఘాల వారు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత మనందరికీ ఉందని, అందరూ చదువుకుంటేనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, ఇతర నాయకులతోపాటు పీలేరు పట్టణానికి చెందిన పలువురు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## సమావేశాన్ని బహిష్కరించిన సిపిఎం, సిపిఐ

**పీలేరు జనవరి 10 ప్రభాతవార్త ః**



మండల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశాన్ని సిపిఎం, సిపిఐ పార్టీలు బహిష్కరించాయి. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల తహశీల్దారు భీమేశ్వరరావు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు కొందరు గైర్హాజరయ్యారు. దీంతో అధికారుల తీరును నిరసిస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ధనాసి వెంకట్రామయ్య, సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ లు మాట్లాడుతూ పీలేరు మండలంలో ఎస్సీ, ఎస్టీ మాన రిటింగ్ సమావేశం ఉందని, సకాలంలో అన్ని శాఖల నుంచి అధికారులు హాజరు కావాలని తహశీల్దారు అన్ని శాఖలకు సమాచారాన్ని అందించారని చెప్పారు. అయినా ఉద్దేశపూర్వకంగా సాంఘిక సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖ, బ్యాంకింగ్ అధికారులు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలలో ఆర్థిక సాధికార, స్వాలంబనను ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్టాండ్ అఫ్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన, నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రూపాయి నుండి కోటి రూపాయల వరకు వివిధ ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాల కోసం నిధులు అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ, బ్యాంకులు ఎస్సీ, ఎస్సీలను చులకనగా చూస్తూ, రిజర్వు బ్యాంకు నిబంధనలను తుంగలో తొక్కి ఏ ఒక్క దళితుడు కూడా న్యాయం చేయకుండా డబ్బున్న బలిసిన వాళ్లకు మాత్రమే చేస్తూ నిరుద్యోగులను, స్వయం ఉపాధితో ఎదగాలని చూస్తున్న మహిళలను ఇబ్బంది పెడుతూ, షూరిటీ లేకుంటే ఎటువంటి రుణం ఇవ్వమని బ్యాంకర్లు బెదిరిస్తున్నా, వారి బారిన పడ్డ దళితులు ఈ సమావేశంలో వారి బాధలను చెప్పుకుందామని వస్తే సంబంధిత అధికారులు సమావేశానికి రాకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో తాము బహిష్కరిస్తున్నామన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**బద్వేలు అర్బన్, జనవరి 10 , ప్రభాతవార్త :**



ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి, గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో తెల్లవారుజామునుండే ఉత్తర ద్వార దర్శనంలో స్వామిని దర్శించుకున్నారు. కలియుగ వైకుంఠమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శిస్తే అనేక శుభఫలితాలు సిద్ధిస్తాయనే భక్తులు తెల్లవారుజామునుంచే పలు వైష్ణవాలాయాలకు భక్తులు క్యూ కట్టారు. ఆలయ నిర్వాహకులు, కమిటి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంకాలం పురవీదులలోపల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ గొడిసిపాటి అంకయ్య, మెంటా వెంకట నాగేంద్ర, బండారుసురేష్‌బాబు, మాడపూరు రమణ, మాలేపాటి సుధాకర్, కుప్పం సుధాకర్ మడియాల జగదీష్, నాగేశ్వర్‌రెడ్డి, శివ సాయి ఈవెంట్స్ సాయి, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, సిద్దయ్య, గంగిరెడ్డితో పాటు పలువురు కమిటి సభ్యులు కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథుడిని దర్శించుకున్న తులసి రెడ్డి.

**వేంపల్లి, జనవరి 10, ప్రభాతవార్త :**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి శుక్రవారం పులివెందులలోని శ్రీ రంగనాధ స్వామి దేవాలయంలో శ్రీ రంగ నాధుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి హిందువులకు పరమ పవిత్రమైన పండుగ అన్నారు.

## అర్హులైన పేదలందరికీ 3 సెంట్ల ఇంటి స్థలం 3 ఎకరాల సాగుభూమి మంజూరు చేయాలి



**బ్రహ్మం గారి మఠం జనవరి 10 ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గారికి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల నాయకులు పెద్దులపల్లి ప్రభాకర్, నారాయణ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండలంలోని పేదలందరికీ మూడు సెంట్ల ఇంటి స్థలం మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, మండలంలో భూమిలేని పేదలు చాలామంది ఉన్నారని అటువంటివారిని గుర్తించటంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని, మండలంలో వందల ఎకరాలు భూ కబ్జాదారులు ఆక్రమించి చేసుకుంటున్నప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా గాలికివదిలారని ఏళ్ల తరబడి భూములు ఆక్రమణకు గురవుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియదని వారు పేర్కొన్నారు పంచాయతీల వారీగా సచివాలయం సిబ్బందితో కమిటీ వేసి భూమిలేని పేదలను గుర్తించి భూములు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రాజు, సుజన్ కుమార్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**చిట్వేలి, జనవరి 10, ప్రభాతవార్త:**

వైకుంఠ ఏకాదశి వేడుకలను చిట్వేలి మండల వ్యాప్తంగా శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయాలకు దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేఎస్ అగ్రహారం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. కేకే వడ్డేపల్లి మూడు రోడ్ల వద్ద శివపార్వతులతో పాటు అవధూత వెంకయ్య స్వామి, శ్రీరాముల తాత వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెక్కభజనలు, కోలాటం, అగ్నిగుండం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రాత్రి సమయాలలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలోనూ, శ్యామలాంబ సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజధి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పెద్దలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల విజేత చౌటిపల్లి ఎద్దులు

**పులివెందుల, జనవరి 10, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఉలిమెళ్ళ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బండలాగుడు పోటీల్లో చౌటిపల్లికి చెందిన చంద్ర కోడె ఎద్దులు ప్రథమ బహుమతిని సాధించాయి. ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా పులిమెల్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో గ్రామస్తులు నిర్వహించిన బండ లాగుడు పోటీలో పది జతల ఎద్దు పాల్గొన్నా యి. వైఎస్ఆర్ సీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఎద్దుల పోటీలను ప్రారంభించారు. ఇందులో చౌటిపల్లి గ్రామానికి చెందిన చంద్ర కోడెలు 3524.4 అడుగులు బండను లాగి ప్రథమ బహుమతిని, ఎంవీఎస్ ఆర్ బుల్స్ 3084.5 అడుగులు లాగి ద్వితీయ బహుమతిని, వేంపల్లి గ్రామానికి చెందిన రమణయ్య కోడెలు 3004.8 అడుగులు లాగి తృతీయ బహుమతిని , రాజువారి పేట కు చెందిన శ్రీకాంత్ రెడ్డి కోడెలు 2730 అడుగులు లాగి నాలుగవ బహుమతిని ,వరదాయపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు కోడెలు 2688.3 అడుగులు లాగి ఐదవ బహుమతిని పొందాయి. మొదటి బహుమతిని పొందిన చంద్ర కు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరు మీదుగా రూ.50 వేల నగదును గ్రామస్తులు కె గోపాల్ రెడ్డి, గజ్జల వెంకట సుబ్బారెడ్డి, బి జనార్దన్ రెడ్డి, ఏ శ్రీనివాస రెడ్డిలు అందించారు. రెండవ బహుమతి రూ.40 వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు నగదును గ్రామస్తులు విజేతలకు అందచేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు మధ్యాహ్నం నుండి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నిర్వాహకులు గోపాల్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కురబలకోట, జనవరి 10 ప్రభాతవార్త.**

మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు చేసుకున్నారు. కళశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి, ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ లు విద్యార్థులు చేసిన సంక్రాంతి వేడుకలను వీక్షించి అభినందనలు తెలియజేసారు. కళశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ ప్రజలు ఆనందోత్సవాలతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి అని, ఈ పండుగను ఖిపంటలఖి పండుగ అనీ, మార్పు తెచ్చే పండుగ అనీ కూడా అంటారు అని ఆయన అన్నారు. విద్యార్థులకు మరియు వారి తల్లితండులకు కళాశాల తరుపున మరియు సిబ్బంది తరుపున మంచి జరగాలని కోరుతున్నానని ఆయనన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో కళాశాల సిబ్బంది మరి యు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు భోగి మంటల చుట్టూ కోలాటాలు, నృత్యాలు చేస్తూ అలరించడమే కాకుండా గాలిపటాలు ఎగరేస్తూ కళాశాలలో సందడి చేశారు.

## వ్యాపారిపై కత్తితో దాడి

**మదనపల్లెక్రైం, జనవరి 10 ప్రభాతవార్త :**

వ్యాపారిపై కత్తితో దాడి చేసిన సంఘటన శుక్రవారం మదనపల్లెలో చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణశివారులోని ఈశ్వరమ్మకాలనీకి చెందిన కేశవులు కుమారుడు టి.నారాయణ (35) గోనెసంచుల వ్యాపారం చేస్తున్నాడు. బుగ్గకాలువకు చెందిన జగదీష్ అనే వ్యక్తి మద్యంకు డబ్బులు ఇవ్వాలని కత్తితో బెదిరించాడు. నారాయణ ఇవ్వకపోవటంతో కత్తితో చేతిపై నరికి పారిపోయాడు. గాయపడిన నారాయణను మదనపల్లె ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. తాలుకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఆదిశేష వాహనంపై కొలువుదీరిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి




బ్రహ్మంగారి మఠం: జనవరి 10 ప్రభాతవార్త

ఓం నమో వీరబ్రహ్మణే జై వీర బ్రహ్మ జై గోవింద మాంబజై నామస్మరణతో బ్రహ్మంగారిమఠం మంతటా ముక్కోటి ఏకాదశి పర్వదినము సందర్భంగా పుర వీధులు మారు మ్రోగాయ్యి వేకువ జామున నుంచే సుప్రభాత సేవలతో స్వామి వారి పూజా కార్యక్రమాలు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మాతా గోవిందమాంబ అమ్మవారు శ్రీమహావిష్ణువు శ్రీ మహాలక్ష్మి దేవి అవతార స్వరూపిణి రూపంలో ఆదిశేషు వాహనంపై కొలువుతీర గా పూర్వపు మఠాధిపతులు కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి వారు పూజా కార్యక్రమాలు నిర్వహించిన తదనంతరం శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారు దక్షిణ ద్వారం వైపున భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు కోరిన వారికి కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా శ్రీమహావిష్ణువు అవతారంలో బ్రహ్మంగారు గోవింద మాంబ పై తన పాదాలను ఉంచి ఏకాంత సేవగా కొలువు తీరారు స్వామివారి దర్శన భాగ్యం కోసం వేకువ జామునే వివిధ గ్రామాల నుండి భక్తులు బారులు తీరారు అనంతరం శ్రీ గోవిందమాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు మంగళ వాయిద్యాలతో కోలాట బృందం నృత్య ప్రదర్శన మధ్య గ్రామోత్స వముగా ఆదిశేష వాహనంపై ఊరేగుతూ శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణం చేరుకుని ఈశ్వరి దేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల వారు కుటుంబ సమేతంగా శ్రీ గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల ఉత్సవమూర్తి విగ్రహములకు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి నివాసగృహం వైపుగా గ్రామోత్సవముగా తరలి వెళ్లారు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆద్వర్యం లో ప్రాంగణం అంతటా విద్యుత్ కాంతి కిరణాలు, పుష్పగుచ్ఛములతో ప్రత్యేక ఆకర్షణీయంగా ఆలయ ప్రాంగణమంతా ముస్తాబు చేయగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భజన మండలి వారిచే ఏక నామ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భక్త బృందం వారు ఆలయ ప్రాంగణంలో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## కనువిందుగా దశావతార వెంకటేశ్వరస్వామి కల్యాణం




చిన్నమండెం జనవరి 10 ప్రభాతవార్త:

మండలంలోని చాకిబండ గ్రామ కస్పాలో వెలసిన మహిమాన్వితుడు దశావతార వెంకటేశ్వర స్వామి కళ్యాణం ముక్కోటి వైకుంఠ ఏకాదసి సందర్భంగా శుక్రవారం వేలాదిమంది భక్తుల వీక్షణాల మధ్య వేదపండితుల మంత్రోచరణాలతో మద్దిరాల బయారెడ్డి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో కనువిందుగా జరిగింది. ఈ ఉత్సవాలాలో బాగంగా స్వామివారిని వివిధ పుష్పాలతో సుందరంగా తీర్చి దిద్దారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం రాత్రి కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికళ్యాణం కనువిందుగా వీక్షించారు . అనంతరం ఉత్తర ద్వారం ద్వార స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కు కొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో స్థానిక మండల వాసులే కాక రాయచోటి సంబేపల్లి తదితర మండలాల నుండి భక్తులు వేలాదిగాపాల్గొని దశావతార వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తరించారు.

### కన్నుల పండువగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి

## తిరు కళ్యాణ మహోత్సవం



గోపవరం, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. అలాగే లక్ష్మీనరసింహ స్వామి కి తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగినది. కళ్యాణ అనంతరం వేద పండితులు మాట్లాడుతూ స్వామివారి కళ్యాణం తిలకించటం వలన దంపతుల మధ్య వైరాగ్యం తొలగిపోయి, ఎంతో అన్యోన్యం గాను, సంతోషంగా ఉండగలరన్నారు. అలాగే శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం వలన ఋణ బాధలు, చీడపీడ దోషాలు తొలగిపోతాయని అందులోను ముక్కోటి ఏకాదశి రోజున విష్ణు రూప అవతారంలో ఒకరైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం వలన ప్రతి ఒక్కరికి అనుకున్న పనులు సకాలంలో నెరవేరి ప్రశాంతతగా ఉండగలరన్నారు. వెరైటీ షూమార్ట్ అధినేత సోమి శెట్టి భాస్కర్ శ్రేష్ఠి, సతీమణి క్రిష్ణ కుమారి లు కళ్యాణ కైంకర్యం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. యాదాళ్ళ కృష్ణమూర్తి శ్రేష్ఠి, ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సంబేపల్లి జనవరి 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని దుద్యాల గ్రామం పెద్ద జంగంపల్లిలో శుక్రవారం 104 వైద్య సేవలను అకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వైద్య సిబ్బంది అందించే వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ 104 మెడికల్ క్యాంపు ద్వారా అన్ని సేవలు ఉచితంగా లభిస్తాయని ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అంతేకాకుండా గుండెకు సంబంధించిన ఈసీజీ వంటి పరీక్షలు కూడా ఇక్కడ నిర్వహిస్తారని అన్నారు ఆయన పూర్వ వీధుల్లో తిరుగుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటివి వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమతెరలు వాడాలని కాచి చల్లార్చి నీళ్లనే తాగాలని అన్నారు లార్వాలు వృద్ధి చెందకుండా వాటిపై ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి అధికారి ప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్ ఏఎన్ఎం లు ఆశాలు. పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదినం

పీలేరు జనవరి 10 ప్రభాతవార్త :



వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వార దర్శన ప్రవేశం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీలేరు పట్టణంలోని కోటపల్లిలో వెలసిన శ్రీపద్మావతి ఆండాళ్ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, స్థానిక కడప రోడ్డులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయాల నిర్వాహకులు భక్తుల కోసం ప్రత్యేక వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ఈ సందర్భంగా పీలేరు పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది భక్తులు శ్రీ వేంకటేశ్వరుని దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. తిరుపతికి చెందిన చలపతి క్యాటరింగ్, స్థానిక బలిజ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆలయాలకు వచ్చే భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సందర్భంగా చేపట్టిన ఆలయాల అలంకరణలు భక్తులను చక్కగా ఆకట్టుకున్నాయి. కోటపల్లి శ్రీపద్మావతి ఆండాళ్ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి, స్థానిక కడప రోడ్డులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పథకాన్ని పరిశీలించిన రితేష్ రెడ్డి



బద్వేలు, జనవరి 10, ప్రభాత వార్త

నియోజకవర్గంలోని పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను వసతులు మరియు ఇతర సౌకర్యాలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేశారు. టీడీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మధ్యాహ్న భోజన పథకం గత ప్రభుత్వం కక్షతో తీసివేసిందని తెలిపారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకురావడమే కాకుండా అపర అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరు ఈ పథకానికి పెట్టడం గొప్ప విషయం అన్నారు. ఈ పేరు ద్వారా సీతమ్మ దయా మరియు సేవా గుణం తెలుసుకొని విద్యార్థులు వాటిని అలవరచుకుంటారని ఆయన ఆకాంక్షించారు.

## మదనపల్లిలో వైకుంఠ ఏకాదశి

మదనపల్లి జనవరి 10 ప్రభాత వార్త

మదనపల్లిలోనే ప్రధానమైన దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకాదశి పండుగ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. మదనపల్లి లోని ప్రధాన ఆలయాలైన ప్రసన్న వెంకటేశ్వర స్వామి శ్రీవారి నగర్ లోని అభయ లక్ష్మి నరసింహ స్వామి, గోకులంలోని శ్రీకృష్ణ ఆలయంలో ప్రధానంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మరియు ఆలయాల్లో దేవున్ని దర్శించుకుని పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైకుంఠ ఏకాదశికి భక్తులకు కల్పించిన ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ



జమ్మలమడుగు, జనవరి 10, ప్రభాతవార్త:

జమ్మలమడుగు ఎల్ఎంసీ మైదానంలో శుక్రవారం సీఎస్ఐ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ప్రారంభించారు. క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను జమ్మలమడుగు సీఎస్ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు వై. కె. కిరణ్, విజయ్‌కుమార్, మనోహర్‌లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన టీములకు మొదటి బహుమతి రూ. 70వేలు, ద్వితీయ బహుమతి రూ. 40వేలు, 3వ బహుమతి రూ. 15వేలు, 4వ బహుమతి రూ. 10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, అర్బన్ సీఐ లింగప్ప, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సినీ నటుడు రాజ్‌కుమార్ దంపతులు

జమ్మలమడుగు, జనవరి 10, ప్రభాతవార్త:



వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవుని కడపలోని వెంకటేశ్వర స్వామిని సినీ నటుడు రాజ్‌కుమార్ ఆయన భార్య రమాదేవిలు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



ప్రొద్దుటూరు జనవరి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌతమి మహిళా కళాశాలలో రెండు రోజుల పాటు శుక్రవారం సంక్రాంతి సంబరాలు ముందస్తు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విద్యార్థినిలకు వివిధ రకాల ఆటల పోటీలు, మెహందీ, ముగ్గుల పోటీలు వంటి వాటిని నిర్వహించామన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందించామన్నారు. రెండవ రోజు విద్యార్థినిలు తెలుగు సాంప్రదాయ బద్ధమైన సంక్రాంతి పండుగ విశిష్టత గురించి, వేషధారణలో దూడూ బసవన్న వేషాలు, భోగి మంటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ వస్త్ర ధారణతో సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియచేస్తూ విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఫుడ్ ఫెస్ట్‌లో వివిధ రకాల సాంప్రదాయ పిండి వంటలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో డైరెక్టర్ శైలూష, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు జాబిర్, అలీ, కోటేశ్వరరావు, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### - భక్తులతో పోటెత్తిన వైష్ణవ ఆలయాలు



గాలివీడు, జనవరి 10(ప్రభాతవార్త):

మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, గేటు వద్ద కోదండ రామాలయం, బాలికోన్నత పాఠశాల వద్ద గల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాల దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ రోజును విష్ణువుమూర్తిని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. పెద్దూరు బ్రాహ్మణవీధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్నప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాట్లను దేవాదాయ శాఖ ఈఓ కొండారెడ్డి పర్యవేక్షించారు.

## బాబా ఆలయంలో వైకుంఠ ఏకాదశి

కలకడ జనవరి 10 ప్రభాతవార్త :



మండలంలోని గోపాలపురంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షతో ఉదయం కలిశ పూజ గో పూజ, 108 కలిశ కుండలతో జలాభిషేకం గీతా పారాయణం సుధాకర్‌స్వామి చే శివలింగానికి ప్రాణ ప్రతిష్ట, షిరిడి సాయిబాబాను పుష్ప పల్లకిలో ఊరేగింపు జ్యోతులు వెలిగించుట పలు కార్యక్రమాలు ఆలయ నిర్వాహకుడు నాగయ్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపవాస దీక్షతో ఉన్న మహిళలు ఆలయంలో భజనలతో అలరారారు. సనాతన ధర్మ రక్షణ కోసం మురళీకృష్ణ (మైదుకూర్) వారిచే సాంస్కృతిక వేషధారణతో భక్తి పాటలతో నాట్య ప్రదర్శన నిర్వహించారు. శివమాల పీఠాధిపతి మల్లికార్జున స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి ముక్తికి మార్గమని, ప్రతి హిందువు సనాతన ధర్మాన్ని ఆచరించి నడుచుకోవాలని కోరారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



రాయచోటి జనవరి 10 ప్రభాతవార్త

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డాక్టర్ సుధాకర్ రెడ్డి, విఆర్డియెస్ సురేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర, విఆర్డియెస్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో నియోజక వర్గ వ్యాప్తంగా 10 టీమలు పాల్గొన్నాయి. క్రీడల్లో గెలుపొందిన సాయి ఇంజనీరింగ్ కళాశాల టీంకు ప్రథమ బహుమతి మరియు కప్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీంకు ద్వితీయ బహుమతి మరియు కప్, ప్రశంసాపత్రాలను శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, విఆర్డియెస్ సురేంద్రారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు క్రీడలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉంటారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభని ప్రపంచానికి తెలియకుండా పోతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయిలో క్రీడా కారులను ఆదుకునేందుకు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్ఓడిలు, వాలీబాల్ కోచ్ గౌస్ మోదీన్, ఫిజికల్ డైరెక్టర్లు మల్లేష్, వెంకటరమణ పాల్గొన్నారు.

## శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో విశేష పూజలు

పీలేరు జనవరి 10 ప్రభాతవార్త :

వైకుంఠ ఏకాదశీ పర్వదినం పురస్కరించుకుని వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి లో వెలిసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి విశేషాలంకారణతో అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకలకు డి ఈ ఈ పీ. ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వారు అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశితో కిక్కిరిసిన ఆలయాలు

గుర్రంకొండ, జనవరి 10, ప్రభాతవార్త



ముక్కోటి, వైకుంఠ ఏకాదశితో భక్తులతో ప్రధాన ఆలయాలు కిక్కిరిశాయి. శుక్రవారం ఉదయం నుండీ భక్తులు అధిక సంఖ్యలో వెళ్ళి పూజలు, అభిషేకాలు చేయడం జరిగింది. తరిగొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం, బురుజుపల్లిలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం, గుర్రంకొండ వోని ఆంజినేయస్వామి ఆలయం, పోలేరమ్మగుడి, ఇంధిరమ్మకాలనీలోని సాయిబాబాగుడి, చెర్లోపల్లి లో శ్రీరెడ్డెమ్మకొండ ఆలయాలలో భక్తులు పాల్గొని మొక్కుకోవడం జరిగింది. తరిగొండలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ముఖ ద్వారం గుండాపోయి ఈ ఆలయంలో ముక్కోటి ఏకాదశికి పూజలు నిర్వహిస్తే సకల సంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం. దీంతో ఉదయం నుండీ సాయంత్రం వరకూ భక్తులు పోటెత్తారు.

## అట్టహాసంగా సంక్రాంతి పండుగ సంబరాలు



కడప జనవరి 10 ప్రభాత్‌వార్త

కడప కందుల సంస్థ ముందస్తు సంక్రాంతి సంబరాలను మనంగా నిర్వహించారు. ఇం దులో భాగంగా గంగి రెద్దుల కోలాహలం, హరిదాసుల సందడి, భోగి మంటలు., ఆటపాటలు భోగిళ్ల గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలియచేశారు. విద్యార్థులంతా సంప్రదాయ దుస్తులతో అందరినీ అలరించారు. వారిచే ఇ ర్నిక్ వాక్ నిర్వహించారు, అనంతరం విద్యార్థులు గాలి పటాలను ఎగురవేశారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ మూర్తి మాట్లాడుతూ భోగి స్నాలను గురించి వివరించి ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టత గురించి వివరించి పిల్లలతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలతో పాటు వివిధ రకాల ఆటల పోటీలు, భోగిమంటలు వేసి, ఉపాధ్యాయుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు, వైస్ ప్రిన్సిపాల్, డీన్‌లు, విభాగాధిపతులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఉత్తర ద్వార ప్రవేశం



యర్రగుంట్ల జనవరి 10 ప్రభాతవార్త

వైకుంఠ పర్వదినం రోజున శుక్రవారం చిలంకూరు గ్రామంలోని శ్రీ గోదా మహాలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార ప్రవేశం నిర్వహించారు. గోవిందా గోవిందా అని నామస్మరణతో స్వామివారికి అభిషేకం జరిపించి, పూలతో అలంకరించి, ఉదయం 6 గంటలకు దేవాలయ అర్చకులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తర ద్వార ప్రవేశం జరుపబడింది. సంవత్సరానికి ఒక్కరోజు మాత్రమే ఉత్తర ద్వార ప్రవేశం జరుగుతుందని. ఈ దినము స్వామివారికి అతిప్రీతిపరమైన రోజు అని, ఈరోజు గోవింద నామస్మరణతో ఉత్తర ద్వారం దదర్శనం చేసుకున్న వారికి ధన ఆయురారోగ్యాలు కలుగుతాయని అర్చకులు చంద్రశేఖర్ శర్మ తెలిపారు.

## మార్మోగిన వెంకటేశ్వర స్వామి ఆలయాలు



లక్కిరెడ్డిపల్లి : జనవరి 10 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె మండల ఎంపీపీ మధ్యలో సుదర్శన్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు కడియాల వెంకటప్రసాద్, రత్నమ్మ దంపతులు వచ్చిన భక్తులకు దర్శనం అనంతరం పంచామృతం, ప్రసాదాలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఓబులేశుని కొండపై వైకుంఠ ఏకాదశి వేడుకలు

వాల్మీకిపురం, జనవరి 10 ప్రభాతవార్త :



మండలంలోని చింతపర్తి ఓబులేశుని కొండలో వెసలిన శ్రీ ఓబులేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఉదయం నుంచినే కొండకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు ఆలయంలో ఉత్తర ముఖంగా ఉన్న వైకుంఠ వాకలిలో గుండా భక్తులు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. విశేషాలంకరణలో ముస్తాబైన ఓబులేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు వైకుంఠ వాకలిలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వైకుంఠ ఏకాదశి విశిష్ఠతను భక్తులకు వివరించిన అనంతరం వైకుంఠ వాకలి దర్శనం శనివారం కూడా కొనసాగనున్నట్లు ఆలయప్రధాన అర్చకులు విద్యా సాగర్ స్వామి తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని, నేడు శనివారం కూడా కొండపై ఆలయ తలుపులు తెరుచుకుని ఉంటాని, భక్తులకు వైకుంఠవాకలి దర్శనం కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు విద్యాసాగర్ స్వామి, స్వామి మాలధారణ భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

బద్వేలు అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త

బద్వేలు ఆర్టీసి డిపోలో ఉత్తమ పనితీరును కనపరచి పలువురు ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచిన డ్రైవర్లు, కండక్టర్లు, మరియు మెకానిక్‌లకు ప్రపంచ పత్రాలు అందజేశారు. శుక్రవారం స్థానిక డిపోలో డిఎం నిరంజన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డిపో అభివృద్ధి బాటన నడచేలా డీజిల్, ఆదాయము, కార్గో తదితర అంశాలలో డిపో అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. డిపో అభివృద్ధి పట్ల ఉద్యుగుల్లో పోటీతత్వం కలిగి ఉండాలన్నారు. ఉద్యోగులు చేసే ప్రతి పని సత్ఫలితాలు ఇచ్చేలా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ, బిఎస్ నాయక్, ఎంసి, టి. శివప్రసాద్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

